




# ఋషి వాక్యాలు

బి.వై. నారాయణరెడ్డి

# రెడ్డి సూక్తులు

## (మరియు గేయాలు)



బుసిరెడ్డి యజ్ఞనారాయణరెడ్డి

ఇందిరా పబ్లికేషన్స్

కావలి, నెల్లూరుజిల్లా

బ్రాంచి : భారతపేట, 4వ లైను, గుంటూరు-2.

ప్రథమ ముద్రణ : జూన్ 1984

మూల్యము : ఐదు రూపాయలు





ముద్రణ :
బాపూజీ ప్రింటర్స్,
గుంటూరు-3.
ఫోన్ నెం. 22172

# అంకితం



ఆ. వె : మంచిసూక్తులెన్నొ మాయమ్మ చెప్పెను
లక్ష్మిదేవివంటి లక్ష్మమమ్మ
అంకితమ్మునిత్తు నందుకే అమ్మకు
భక్తి ప్రేమ గౌరవముల తోడ.

# ముందుమాట

శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారి 'అరుసారాకథ' లకు పరిచయ వాక్యాలు వ్రాస్తూ మహాకవి శ్రీశ్రీ గారు రచయితల్ని రెండు రకాలుగా విభజించారు. ఒకటి మహానుభావులు, రెండు మామూలు మనుషులు. మహానుభావుల రచనలు మహానుభావులకే అర్థమయేలా వుంటాయి. మామూలు సగటు మనిషికి అవి అర్థంకావు. నిజానికి కొందరి రచనలు నా కర్థంకావు. అర్థం చేసుకోవాలని ఎంతో ప్రయత్నించిన మీదట అర్థం చేసుకోగలుగుతున్నాను. అలాంటప్పుడు మామూలు సగటు మనిషికి ఆ రచనల వల్ల లాభమేమిటి? అన్న సందేహం పదే పదే నన్ను వేధిస్తూంటుంది. (మహానుభావులకు నేను చెప్పాల్సిందేమీ లేదు. వాళ్ళ దగ్గర, వాళ్ళ రచనల మూలంగానే నేనెంతో తెలుసుకున్నాను. నేను తెలుసుకున్నది నాన్నా తెలియని వారికి తెలిసేలా చెప్పాలని నా తాపత్రయం. అందుకే సులభంగా అర్థమయేలా సరళమైన భాషలో, చదువు రాకున్నా, చదువొచ్చిన వాడు చదువుతుంటే విని అర్థంచేసుకునేలా ఉండాలని తాపత్రయపడ్డాను. మామూలు భాషలో సూక్తులు చెప్పాను సగటు మనిషి దీన్నర్థం చేసుకుంటే నా ఆశయం సిద్ధించినట్లే)

నా ఈ పుస్తక ప్రచురణలో తోడ్పడిన మిత్రులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనములు.

గౌరవనీయులు, మిత్రులు శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి గారంటే నాకెంతో అభిమానం. వారి రచనలు నాకెంతో మార్గ దర్శకాలు. వారి పరిచయ వాక్యాలు నా రచనకెంతో శోభనిస్తున్నాయి. వారికి సర్వదా నేను కృతజ్ఞుణ్ణి.

మణి చిత్రాన్ని ముచ్చటగా తీర్చిదిద్దిన చిత్రకారుడు చిరంజీవి G. K. దుర్గాప్రసాద్‌కు నా ఆశీస్సులు.

నా ఈ రచన ప్రచురణలో సహకరించిన మిత్రులు శ్రీ సి. హెచ్. కృష్ణకుమార్ గారికి నా కృతజ్ఞతాభివందనములు.

నా ఈ రచనను మీ చేతుల్లో వుంచేస్తున్నాను. నా ఆశయం సిద్ధించిందీ లేనిదీ మీరే నిర్ణయించండి.

ఇట్లు

నారాయణ రెడ్డి.

# "వినుడుం రెడ్డి సూక్తి ...."

"బాధ కవిత్వానికి పర్యాయపదం" అని మహాకవి శ్రీశ్రీ గారు ఒక చోట చెప్పేరు. చాలాసార్లు చాలాచోట్ల చెప్పేరేమో కూడా అయితే, మానవ సమాజమే లేకపోతే మహిలో ఏ బాధా ఉండదు అని ఖచ్చితంగా చెప్పలేకపోయినప్పటికీ కవిత్వం మాత్రం ఉండదు అని నిక్కచ్చిగా చెప్పవచ్చు.

స్పైనోజా మహాశయుడు అనుకుంటాను చెప్పేడు— లోకంలో మానవులు అనే బహువచనం లేకుండా ఇంత లోకానికి ఒక్కగా నొక్క మానవుడు ఏకవచనంగానే ఉండిపోతే అతగాడికి ఏది నీతి ఏది అవినీతి అనే విషయాలే ఉండవు — అని చెప్పేడు ఆయన. అటువంటప్పుడు లోకంలోని ఆ ఒక్క నరమానవుడూ భాష కోసం బాధ పడనక్కరలేదు కవిత్వం కోసం కష్టపడనక్కరలేదు. ఆ రెండూకూడా అతగాడికి ఉండవు. శారీరక సంబంధమైన బాధ ఏదైనా అతనికి కలిగినప్పటికీ కూడా ఆ బాధ లోంచి కేకలూ మూలుగులూ పుట్టవచ్చునేమోగాని కవిత్వం మాత్రం పుట్టదు.

మానవుడు ఏకాకి కాకుండా సంఘజీవి కాబట్టే భాష పుట్టింది, కవిత్వం పుట్టింది. మానవుల్లాగే కవిత్వం కూడా సంఘజీవి. మానవ సమాజమే లేకపోతే మనిషికి కవిత్వమే లేదు.

"అది అలా కాదు"

అవి వాదించే సంఘజీవుల్ని మనం ఓ కంట కనిపెట్టి ఉండడం మంచిది. ఎందువల్లనూ అంటే:

వాళ్ళు సంఘంలోనే ఉంటూ సంఘంవల్లనే బాగుపడుతూ ఆ సంఘం గురించి పూర్తిగా మర్చిపోయినవాళ్ళు అయినా అయి వుంటారు; లేదా సంఘానికి వెన్నుపోటు పొడిచినవాళ్ళు అయినా అయి వుంటారు. మరింక అటువంటివాళ్ళు కవిత్వంలోకి దిగితే ఆ కవిత్వం తమవంటి మరపుగాళ్ళ సరదాకోసం లేదా తమలాంటి వెన్ను పోటుగాళ్ళ సరదాకోసం అయివుంటుంది. లేదా, సంఘం గురించి మర్చి పొమ్మని అందరికీ సలహా చెప్పేదిగానైనా అయివుంటుంది. లేదా తాము సంఘంలో ఎవరికైతే ద్రోహం చేస్తున్నారో వాళ్ళ చూపుని ఆ ద్రోహం నించి మళ్ళించి తప్పుదార్లు చూపిస్తూ తప్పుడు కారణాలు చెప్పేదిగా అయినా అయివుంటుంది.

ఇదంతా ఎందుకు చెప్తున్నానూ అంటే ; కవిత్వానికీ సమాజానికీ సంబంధం లేదు అనీ సామాజిక స్పృహ లేకుండా కవిత్వం చెప్పి తీరాలనే ఇటీవల ఒక వాదన పెద్దలు బయలుదేరదీసేరని ఇటీవలనే నాకు తెలియవచ్చింది. అయితే వారి వాదన సమాజ పరిధిని దాటిపోయేది ఎంత మాత్రమూ కాదు. వారి వాదనకి వారు చేసే ప్రచారం సమాజంలోని సోదర మానవుల కోసమే కాని కాకులకి గెద్దలకి చీమలకి దోమలకి కాదు.

శ్రీ బసిరెడ్డి యజ్ఞనారాయణరెడ్డి గారి "రెడ్డి సూక్తులు (మరియు గేయాలు)" చదువుతూ ఉంటే శ్రీశ్రీ మహాకవి గారి "బాధ కవిత్వానికి పర్యాయపదం" అనే సూక్తి నాకు గుర్తుకు వచ్చింది; ఆ సూక్తి సత్యాన్ని ఈ సూక్తులు చాటుతున్నాయి అనిపించింది, ప్రస్తుతం మన దేశంలో అన్యాయం అధర్మం అవినీతి అసత్యం పుట్టల్లో పాముల్లా పెరుగుతూ అజ్ఞానపు చీకటి జనాన్ని కాటేసి తింటూ పోషించి విచ్చలవిడిగా చెలరేగి తిరుగుతున్నాయి ఇదంతా గ్రహించి సహించలేని శ్రీ యజ్ఞనారాయణ రెడ్డి గారు తన బాధనీ కోపాన్ని కవిత్వంలోకి తర్జుమా చేసుకున్నారని నేను తలుస్తున్నాను. శ్రీ రెడ్డి గారు అవనే అన్నారు.

"ప్రజలు పడెడుపాట్లు భగవంతుడెరుగును
రామరాజ్యమనెడి నామ మిడితి
మార్చుకొనడె పేరు బ్రదికున్న తాముదే
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి"

కాని, శ్రీ రెడ్డిగారు ప్రభుత్వసంస్థలో ఉన్నతాధికారులు. అందు చేత జనాలకి జరిగే అన్యాయాలని నివారించే ఉపాయం ఏది అని వెతికితే వారికి పెద్దలంతా ఆలోచించే నివారణోపాయాలే వీరికి కనిపించడంలో ఆశ్చర్యం లేదు.

"సంత వంటి యొక ప్రజాస్వామ్యమనకంటె
సైన్యమేలుటదియె చాల మెరుగు
గూడి దున్న కన్న గ్రుడ్డి దున్న మేలు"

అని అందుకే రెడ్డి గారికి సహజంగా తోచింది.

అయితే —

"ప్రజాస్వామ్యం" పేరిట జరిగే మోసాలనీ అత్యాచారాలనీ చూసి శ్రీ రెడ్డిగారు విసిగిపోయి వాటిని నివారించే సాధనం గురించి మోసపోయారంతే గానీ అందులో వింత ఏమీ లేదని మనం గ్రహించుకోవాలి. ప్రజల్ని పలుపాట్లు పెట్టే వారు గూనివారు కానేకారని వారి సేవల జిందూకులు సద్దివి ఎంతమాత్రం కావనీ కొంచెం గమనించి ఆలోచిస్తే ఎవరికైనా తెలుస్తుంది. అంతేకాదు. ప్రజలకే సైన్యం ఉంటే వారే అగ్గి రాములయితే అప్పుడు నిజమైన ప్రజా రామరాజ్యం ఏర్పడుతుందని కూడా తెలుస్తుంది. అయితే —

ఏవరికి ఎప్పుడు ఏమి తెలసినప్పటికీ తెలియకపోయినప్పటికీ శ్రీ యజ్ఞనారాయణరెడ్డిగారు సరసులూ సహృదయులూ సచ్చరిత్రులూ అని నాకు తెలుసు. వారు కవులు అనికూడా నాకు ఇపుడే తెలిసింది. వారు మంచి క్రీడాకారులు కూడా అని వారిని ఇటీవలనే తెలిసిన చాలామందికి తెలియకపోవచ్చు. కాని శ్రీ రెడ్డిగారు బంతాటలో మంచి ప్రవీణులు. విశాఖ పోలార్‌స్టార్ అథ్లెటిక్ క్లబ్బు పేరు ఆంధ్రదేశంలోనే గాక ఇటు చెన్న రాష్ట్రంలోనూ అటు ఉత్కళలోనూ కూడా బంతి ఆటతో ప్రమేయం ఉన్న జనాలు అందరికీ తెలుస్తుంది. ఆ క్లబ్బువారి బంతాట దళానికి శ్రీ రెడ్డి గారు చాలాసార్లు నాయకత్వం వహించేరు. మన దేశంలో క్రికెట్ ఆడేవారు ధనికవర్గం వారు అయినాఅయివుంటారు; లేక పోతే వారి తాబేదార్లు అయినా అయివుంటారు; కాకపోతే వారికీ వీరికీ

సన్నిహితులు అయినా అయితీరుతారు. ఏ దేశంలో అయినా సరే బంతాట ఆడేవారు మాత్రం సామాన్యజనానికి దగ్గరగా ఉంటారు శ్రీ రెడ్డిగారు ఆఫీసర్ గానే కాకుండా కవిగాకూడా జనానికి దగ్గిరిగా ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. కవితా యజ్ఞనారాయణరెడ్డిగారు తేలికమాటల్లో చెప్పిన ఈ సూక్తుల్లోని బరువు భావాలు అందరూ గ్రహించి ఆనందించగలరని నేను నమ్ముతాను.

30-6-84 రాచకొండ విశ్వనాథశాస్త్రి

విశాఖపట్నం

ఆ.వె: ఆకలయిన కుక్క కన్నము వేసిన
మరువదతని నసలు కరువబోదు
కుక్కకున్న మనిషికున్న భేదమ్మిదే
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 1

ఆ.వె: వేమనే మొనాడు వెలసెను యోగియై
చలము ఋషులలోన గలిసె నేడు
యోగి యగుటకెపుడు భోగికే తగునయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 2

ఆ.వె: సర్వమంతు గలడు సర్వేశ్వరుండంచు
గుడిని రాయిలోప నసలు డబ్బు
అసలు దేవుడున్న దా డబ్బులోనయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 3

ఆ.వె: కినిసి సత్యభామ కృష్ణునే తన్నెను
నెత్తి దిగదు గంగ ఈశ్వరునకు
పట్టమహిషి కంటె చిట్టిరాణే గట్టి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 4

ఆ.వె: భర్త ఢిల్లీలోన భార్య మద్రాసులో
పదవి చేయుచుంద్రు చదువు వలన
ఆలుమగల మధ్య అనురాగ మేమౌను ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: వాణి నాగను చూచి వలపువాఁడు పటవి
మోహమందు జిక్కె బ్రహ్మగూడ
మమత ఘాటకింక మానవు డెంతయు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: పరమ శివుని గూడ పడతి గంగ నెక్కె
సల్లి శాఖ పసుపు వల్లె గాక
పల్లె కాపు కంటె నరకమ్ము లేదయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: విశ్రమించినాను విష్ణు సహస్రనా
తాళపత్రమందు తేనెవు ముడిచి
పంపవాసకయిన సక్కట్లు గలదయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: కృష్ణరాయలప్రభు కీర్తికెక్కిన రాజు
కాళిదాసు గొప్ప కవియె తెలుసు
నీవు చెప్పు మెవరో నీ తాతలెందుకు
వినుము రెడ్డి సూక్తి వినులకీర్తి 9

ఆ.వె: జననమందు నాడు జనని నేడ్పించును
మరణమందు నాడు మనిషి నేడ్చు
జీవితాన నేర్పు జీర్ణమైపోయెరా
వినుమా రెడ్డి సూక్తి వినులకీర్తి 10

ఆ.వె: వనిత నోటి నాల్క పదునాయుధమ్మంత
శక్తివంతమైనయట్టి శస్త్రమౌను
పట్టనీదు తప్పు పతితులగ్గానిసి
వినుము రెడ్డి సూక్తి వినులకీర్తి 11

ఆ.వె: మొగుడు కోపగింప మొండివైనది కక్క-లా
నొచ్చినోడు తన్ని మిన్నకుండు
అసలుదాని కంటె అదుపుది మనమాటా
వినుము రెడ్డి సూక్తి వినులకీర్తి 12

ఆ.వె: పొట్టియగును నీడ ప్రొద్దెక్కు కొలదియు
పొడవు పెరుగు ప్రొద్దుబోవు కొలది
కుజనసుజన మైత్రి నిజములో నిట్లుండు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 1

ఆ.వె: విసరి కసరి కొట్టు వేడినం ప్రేమతో
చీదరించుకొనగ చేరు దరికి
ఆవదాని హృదయ మర్థమే గాదయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 1

ఆ.వె: ప్రజ్ఞగలిగి కూడ పడియుండు ధీశాలి
ప్రోత్సహించు వాని పొందు లేక
అగ్ని గాలిలేక ఆరిపోవుట లేదె ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 1

ఆ.వె: ప్రజ్ఞశాలి యెడల మాటపట్టింపుకై
స్నేహబంధ మెప్పుడు జెడిపోవు
చెరువుమీద నలిగి చెడునది యెవరయా ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 1

ఆ.వె: కదలి చిలికినపుడు గరళంబు వెలువడి
ఆపకటులె జిలక అమృతమందె
విడువరాదు మధ్య వేదాంత శోధన
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 17

ఆ.వె: కాకిగుంపు మధ్య కోకిల పాడినన్
మెప్పు బదులు వచ్చు తిప్పలెన్నో
మూర్ఖజనములోకి పోరాదు మేధావి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 18

ఆ.వె: చిప్పలోన బడ్డ చినుకు చుక్కొక్కటి
ముందు కాలమునకు ముత్తెమయ్యె
సమయమందు చిక్కు సాయమంతేనయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 19

ఆ.వె: విరిగిపోవు పాలు కొరగాని యట్టుల
పులుసు చుక్క యొకటి కలిసెనేని
అప్పు జీవితముల అనుమాన విషమల్లె
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 20

ఆ.వె: సూర్యకాంతి సోకి సూర్యునివలె గాక
చల్లదనపు పోయి చంద్రుడిచ్చు
బుద్ధి కౌశలమున్న సిద్ధుడే శిష్యుడౌ
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 21

ఆ.వె: సరిసమానముగను దరిజేర్చుకొను నగ్ని
కనకమాయెన పెంటతునక పయిన
ఘనునికెప్పుడు గూడ గనరావు భేదాలు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 22

ఆ.వె: సజ్జనునికి రాదు సర్వదా కోపమ్ము
వచ్చెనేని అది వశముగాదు
కడలి పొంగెనేని గట్టువేయ దరమొ ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 23

ఆ.వె: కోకిలమ్మ కాకి గూటిలో పెరిగినా
కంఠమెత్తి పాడ కమ్మగుండు
గుణము మంచిదయిన గుంపు మాటేలయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 24

ఆ.వె: చేసినప్పుడు పనులు చేయకాలోచన
చిక్కులెక్కువగును నిక్కువముగ
పరమశివుడె చిక్కె భస్మాసురునిచేత
వినుము శ్రేష్ఠి సూక్తి విమలకీర్తి 25

ఆ.వె: ఓర్పు నెప్పుడుగాని ఓటమిగా నెంచి
కయ్యమాడబోకు ఘనునితోడ
కదలి శక్తి గనమె గట్టు దాటనిదైన
వినుము శ్రేష్ఠి సూక్తి విమలకీర్తి 26

ఆ.వె: ఆగ్రహమ్ముతోడ అద్దమ్ము చూచిన
గోపమైన ముఖమె గోచరించు
నీవు జూచుపటులె నిను జూచు లోకమూ !
వినుము శ్రేష్ఠి సూక్తి విమలకీర్తి 27

ఆ.వె: ప్రజ్ఞశాలితోడ పంతాలకే దిగి
గెలుతునంచు నెపుడు గలలు కనకు
తరగిపోదు కోటి ప్రయత్నినా హిమగిరి
వినుము శ్రేష్ఠి సూక్తి విమలకీర్తి 28

ఆ.వె: మిత్రుడైన వాడు శత్రువుగా దోచు
బుద్ధిమాంద్యమై అపోహపడిన
పట్టగలరె గురుతు పగలులా రాత్రిళ్ళు ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: అసలు మౌనమయిన అతివాగుడగుటయును
మంచిగాదు నిజము నెంచిచూడ
నష్టమే గదా యనావృష్టి అతివృష్టి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: మాట కరకుజూపు మనిషిలో నెప్పుడూ
సున్నితంపు మనసు చూడగలము
ముళ్ళకొమ్మ నుండి ముద్దురాద గులాబి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: కరిగినపుడు మనసు కురిపించు సాయమ్ము
సజ్జనుండు తనదు శక్తి కొలది
కరిగిపోయి గాదె కారుమబ్బు కురియు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: తత్త్వబోధనమ్ము దండుగా వేగాని
మూర్ఖుడైనవాడు మారిబోడు
కప్పగాన తోలు గాడిద పులియౌనె?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 33

ఆ.వె: కానరాదు పైకి కామమున్నాళ్లు
మనిషియందు జ్ఞానమున్న గుణము
పొగలుగప్పెనేని అగుపడునా మంట?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 34

ఆ.వె: వివిధ మతములుండి వెలుగొందు దేశమ్ము
దేశభక్తి ప్రజకు శ్వాసమున్న
పెరుగుతోట సొంపు వివిధ పుష్పాలున్న
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 35

ఆ.వె: దుష్టజనులతోడ దుర్భాషలాడిన
పరువుబోవు నీకె పదుగురెదుట
మిరపకాయ నములు నీనోరు మండదా?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 36

ఆ.వె: మనసు కలువనట్టి మానవ బంధాలు
జీవితముల జేయు చిక్కువాలు
ఎద్దులెదురులాగ నెటుపోవునో బండి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 31

ఆ.వె: ధనములేనివాని దాతృత్వగుణ మొప్పు
చెరచు వేగమగను జీవితమును
చమురులేనివత్తి చిరకాల మంటదా ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె.: కోపమునకు సహతబట్టి గుణగణంబులబట్టి
ధరణి బైటపడును గుంట్రిబెను
పంపు కిరగాడె బహిరంగమగుచెట్లు ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 39

ఆ.వె.: తెలివి తక్కువయిన తలతక్క మనుషులే
సృష్టించుచుండు రల్లరులను తరచు
కందెనున్న బండ్లు కాలించవే రోడా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 40

ఆ.వె. : తెలివి లేని స్త్రీకి దేవతా స్త్రీవలె
అందమున్న చోన నర్థమగును
పంది మెడనున్న బంగారు గతియేమి ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 41

ఆ.వె. : మాయమైపోవు మబ్బు వర్షించినంతనే
నీరుమాత్రమచట నిలిచియుండు
నిలుచు మంచి, వ్యక్తి నిర్యాణమందినా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 42

ఆ.వె. : వ్యక్తి కెంతయున్న వ్యసనాలభారమ్ము
స్వల్ప కాలమునకె సోలిపోవు
చిన్నగాలి ప్రాప్త చెట్లపండ్ల నురాల్చు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 43

ఆ.వె. : సాగిపోదు నిజము సాఫీగ జీవితం
మోహమునబారియున్న తోడులేక
ఎటుల నడచు బండి ఏకచక్రమ్ముతో
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 44

ఆ.వె. : పూవు రేకులందు లోపమున్నఁగాని
మనసు మంచిదయిన మనుషులే మేలు
చెఱకు వంకరయిన తరిగిపోవునె తీపి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె : శత్రుమూకతోడ మిత్రుడు చేరెనా
కలుగు నష్టమెంతొ గాంచలేము
కూడియేమిచేసె గోష్ఠిలో శక్రు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె : దుష్టజనులనెప్పుడు దూరముంచుటే మేలు
స్నేహమున్నదెప్పుడు చేయరాదు
కాలితాపుకోరరె గార్ధభ స్నేహమున్న
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె : భ్రమసి నీకటందు పాపమంచు దలచినా
తెలియుతాడటంచు నెలవునంగ
జ్ఞానజ్యోతి వెలుపు శూన్యనిష్పత్తని
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె. : కష్టపెట్టకుండ కాయము సుఖముల
బొందగోరువాడు మందమతియె
వ్రేలు వంగకుండ వెన్నయినారాదు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 49

ఆ.వె. : ధనముగల్గియున్న దాసోహమనిచేరి
స్తోత్రములను చేయుచుందురు జనము
కాకులెన్నిరావు నూకలుచల్లిన
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 50

ఆ.వె. : సజ్జనునకిజేయు సాయమ్ము ఫలియించు
దుర్జనునికిజేయ వ్యర్థమగును
పాముబురదనీట ప్రతిరూపు గనరాదు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 51

ఆ.వె. : మంచియన్నగుణము ప్రతివానియందుండు
తెలిసి వాడుకొనెడి తెలివియున్న
బావిలోని నీరు వచ్చునా తోడకే
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 52

ఆ.వె: వసుధలోని నదులు వందలు చేరినా
కడలి పొంగు టెప్పుడు కాంచినాము
పొంగిపోడు ఘనుడు పొగిడిన మాత్రాన
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: చిన్ననాటినుండి పెంచిన విధమును
బట్టియుండు వ్యక్తి భావికూడ
మొక్క రక్షణమ్మె వృక్షమ్ముగాబెంచు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 5

ఆ.వె: హద్దుమీరినప్పు డతిసౌమ్యుడైననూ
జెరపుసేయగూడ సిద్ధమగును
తీపియంచు చెరకు తిందుమా వ్రేళ్ళతో
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 5

ఆ.వె: సొంత ఘనతగూర్చి పొదబెట్టు పురుషుడు
కార్యశూన్యుడౌను ఖండితముగ
ఉరుము లెక్కువయిన కురువదు మేఘమ్ము
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 56

ఆ.వె: ఉన్నవాని జోలికొక్కడూ పోరెప్డు
పిల్చి వేయుచుండ్రు బీదవాని
చెరకునదలి పిప్పిచేరదా చీమయూ
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 57

ఆ.వె: పాడువ్యసనములను వీడ యత్నించని
వ్యక్తి జీవితమ్ము వ్యర్థమగును
గంపనింపలేదు గలుపుతీయనిపైరు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 58

ఆ.వె: పారినంతమేర పాడుచేయు వరద
పెంచునూట బావి విలువ నెంతో
కామ ప్రేమగుణము లంటె జీవితమున
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 59

ఆ.వె: సొంత తెలివి కూడ ఎంత నేర్చినగాని
గురువులేని విద్య గుడ్డి విద్య
తరము పట్టుకుండ మెరియునే రత్నమ్ము
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 60

ఆ.వె: తగినతోడు లేక తగినస్తోమము లేక
కార్యరంగమందు కాలునిడకు
కర్రలేనివాని గొర్రైన కరచును
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 6

ఆ.వె: జీవితాన కొన్ని స్థిరమైన నియమాలు
లేనివాడు నమ్మరానివాడు
ఎముకలేని నాల్క ఎటులైన తిరుగురా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 62

ఆ.వె: అందుకొనగ ఫలము నాలోచనే గాదు
చేయవలయు కృషియు చెమటలోడ్చి
నారుపోయగానె పడచిరాదోయ్ పంట
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 63

ఆ.వె: నష్టపడుటెగాక కష్టాలు తప్పవు
చేరనిత్తువేని చెంత ఖలుని
కొరివితోడ తలను గోకిన సేమాను
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 64

ఆ.వె: చదువు కలిమియుండి సంస్కార హీనుడు
భంగపడుట నిజము పడుగు రేదుట
ఉడికినంతలోనె ఉల్లి కంపెటుబోవు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 65

ఆ.వె: కఠిన హృదయునెడల గఠిన పద్ధతితోనే
వ్యవహరించుకొంతో నవసరమ్ము
తెయ్యచువ్వావంపు పొయ్యికే తగునయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 66

ఆ.వె: కోరుకొనక గూడ కీర్తి తానయివచ్చు
సర్వకాలములను సజ్జనునికి
కోరుకొనక నదులు చేరవా సాగరం ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 6S

ఆ.వె: పరిచయస్తులెపుడు ప్రజ్ఞశాలురయిన
పెరుగునెంతగానో నరుని విలువ
గ్రుచ్చగానె పూలు గొప్పదా దారమ్ము
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 68

ఆ.వె: పచ్చగడ్డి మేసి పాలనిచ్చును గోవు
ఏము కా[illegible]వేయు పా[illegible] ద్రావి
[illegible] లేయల [illegible]
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: [illegible]పోక [illegible] గోవు [illegible]
న[illegible] గ[illegible] శాం[illegible]ము [illegible]
వేడి ఇనుములోను వే[illegible]
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: బాప [illegible]
పిల్ల [illegible] వెళ్ళిపైన
చేయు పనుల బట్ట జీవి [illegible]
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: విషము [illegible] వేమన్న గనిపుట్టు
[illegible] యుదయ [illegible]
వి[illegible] స్వ[illegible]క్తి కండు వేషమ్ము కోసము
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె : కొంత ప్రాణముగాని ఎంతవారో అందమ్ము
కాంతినిచ్చు చిన్న కంటికయిన
ఘనుని స్నేహమిచ్చు మనిషికెంతో శోభ
వినుము రెడ్డి సూక్తి వినుతికీర్తి 73

ఆ.వె : అనుభవించలేని ఐశ్వర్య మెందుకు
లో[illegible]త్రైన గొప్ప ప్రశంసలేల
అందమేమి లాభమంధుని భార్య
వినుము రెడ్డి సూక్తి వినుతికీర్తి 74

.వె : గాలి [illegible] సుస్థిరమైన [illegible]
[illegible] [illegible]
కలిమి పోయినంత [illegible] [illegible]
వినుము రెడ్డి సూక్తి వినుతికీర్తి 75

ఆ.వె : ఆకలెరుగనంచు పసుల మందొక్కటుం
పాలుమాటింగ నాకలుగును నొక్కటే
ధర్మకారి [illegible] దైవమ్ము పని యేగా!
వినుము రెడ్డి సూక్తి వినుతికీర్తి 76

ఆ.వె : నేతల చిరునగవులు సిరిమూట కన్నీరు
మొదటి దెపుడు చూడ ముచ్చటయిన
మూట కంటినీటి నూరిక గార్చుటె
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె : ఓటు కొచ్చినప్పుడున్నది గుడిసెలో
పేదజూడ నతను మేడదిగడు
ప్రజల సేవలోనె పరమార్థముండదయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె : ఉదయమందు సూర్యుడుండునెంతొ ఎర్రగా
అస్తమించునప్పుడటులె నుండు
కలిమిలేములందు ఘనుని హాసమొకటె
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె : కట్టుబట్టలేదు కడుపు కన్నముత్తేసు
తెలివిజ్ఞాన గూర్చి పలుకు మంత్రి
ప్రజల సేవజేయు ప్రముఖులు నేరయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: ఎట్టి పనికినయిన ఈ కాలమందున
లంచమియ్యవలెను కొంచెమయిన
కోరలేదె జుట్టు తిరుపతి దేవుడూ
**వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి** 81

ఆ.వె: మంత్రియగుటతోనె యంత్రాంగ మంతయూ
నింపివేయు తనదు గుంపుతోడ
దీపముండగానె దిద్దుకో నీయిల్లు
**వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి** 82

ఆ.వె: ధృవపరుచవలయును వ్రేలుము ద్రెమ్మెల్యే
పదవికి దరఖాస్తు పంపునపుడు
వ్రేలుముద్ర విలువ ఏమ్మెల్యే కేదయా?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 83

ఆ.వె: నిప్పుమీదకాగి నిప్పునే చల్లార్చు
నీరు దానిగుణము మార్పులేక
నేటి రాజకీయవేత్త లింతేనయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 84

ఆ.వె : రా. గారి పక్క రథ మెక్కి మెరయగును
సజ్జదయిన మరియు గజ్జిదయిన
మంత్రి కొడుకున సునుపై మట్టెబుద్ధియయునూ
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 85

ఆ.వె : సాయపడెద ననిన సజ్జనుడధికారి
అష్టపుల్ల వేయు నా గుమాస్త
వరము దేవుడీయ నమలునా పూజారి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 86

ఆ.వె : ప్రజలనెల్ల తృప్తిపరతు రే యధికార్లు
మంత్రిగార్ల మాటలు మందమగున
చేయునేమి ఎల్లు చెడుదైన నాగలి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 87

ఆ.వె : అధికమయ్యె నిప్పు డవినీతి పెరుంచును
చెప్పు నాయకుండె చెయ్యి చాపు
కంచచేనుమేయు కాచున దెవరయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 51

ఆ.వె: అసలువాని వదలి అనుచరు శిక్షించి
కూల్చగల రెలంచగొండితనము
పుట్టపైన గొట్టగొట్టినా పాములు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 89

ఆ.వె: వదలివేసి నాటి స్వాతంత్ర్యయోధుని
గద్దెనెక్కె నేడు కాంగ్రెసతడు
మొదట చెప్పులకన్న పిదప కొమ్ముగాచె వాడి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 90

ఆ.వె: నాడు త్రొక్కిపెట్టి నరసహా డాంధ్రుని
మొట్టుచున్నవాడు ముల్కినేడు
ఇంతపోరు బాధ ఇంతింతగాదయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 91

ఆ.వె: కొన్ని లక్షలతను కోట్లు కొల్లగొట్టుచుండ
పిప్పిగానమారె బీదవాడు
నీదు పాడుతుపుడు నీకొఱకె గదా ?
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 92

ఆ.వె: ఉన్న చోటనుండె నొకడు వృద్ధగుమాస్త
పైకిబోయె నొక్క పడుచుపిల్ల
అసలు లంచమెరుగ నని జెప్పు సధికారి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: ధీరగుణముచూపి దేశద్రోహులనెల్ల
కరుణ చూడకుండ కడతేర్చ వలయును
గరిక చిగురువేయు కడద్రవే మిగిలినా
వినుము రెడ్డి సూక్తి విమల ర్తి

ఆ.వె: ఎన్నుకున్నదివె ఈ ప్రభుత్వమ్మును
గుణములేని దంచు గొణగనేల
రోట దలనుదూర్చి రోదించనేలయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: ఈ ప్రణాళికలకు నెంతవెచ్చించిరో
ఫలము పోల్చిచూడ స్వల్పమయ్యె
పూచిపుడమియంత కాచేది గంపెడా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: ధనము నిత్యమనిన దైవాన్ని మార్చును
మతము పేరు చెప్పి మానవ్రుంచు
మనుషులెడల నాశని మమకార మింకెంత
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 97

ఆ.వె: పిండుచున్నవాడు బీదప్రజలనెపుడు
రాజకీయమనెడు రంగుబూసి
వెన్న యెటులవచ్చు వీనాగడే మ్రింగిన
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 98

ఆ.వె: పెరిగిపోయె నొక కుటీర పరిశ్రమ
పాలనాధికార్ల ప్రాపు వలన
కాపు సారలేని గ్రామమ్ము లేదయా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 99

ఆ.వె: రద్దుచేసి కులము రాజ్యాంగ చట్టాన
అండనిత్తుమనిరి హరిజనులకు
మరొక కులము బుట్టె హరిజన క్రిష్టియన్
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి 100

ఆ.వె: సంతసంబటి యొక ప్రజాస్వామ్యము
సైన్యమేలునదియె చాల మరుగు
గూని దున్నకన్న గ్రుడ్డిదన్నె మే
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: ప్రజలు పడెడు పాట్లు భగవంతుడే
రామరాజ్యమనెడు నామమునిడిర
మార్చుకొనెడె పేరు బ్రదికిన్న రా
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: పశుల పాలనమున పాడిసమ్మునకం
గంటిబాలు స్వేచ్ఛ గలిగియున్న
స్వేచ్ఛ చేపుడుగు సేవింప గంటేవి
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

ఆ.వె: రచన మెచ్చువేసి రసపీంచు కవనీడు
కవిత జదివి నీవు కష్టపడకు
గంధపుబోడి వింటిసి గార్ధభ మునుగుచు
వినుము రెడ్డి సూక్తి విమలకీర్తి

# గేయాలు

అప్పుడప్పుడు కవి సమ్మేళనములు జరిపించినపుడు వ్రాసి చదివిన గేయాలు కూడా యిందు పొందుపరుస్తున్నాను. వీటి రచనకూడా సులభ శైలిలో పామర జనానికి అందుబాటులో వుండేట్లు వ్రాశాను. పాకిస్తాన్ మనదేశంపై దురాక్రమణ జరిపించినపుడూ, పంచాయితీ రాజ్య రజితోత్సవ సందర్భంగానూ, తెలుగు సాంస్కృతికోత్సవాల సందర్భంగానూ, గాంధిజయంతి సందర్భంగాను నేను సన్మానింపబడినప్పుడు వ్రాసి చదివిన గేయాలు ముఖ్యంగా వున్నాయి. సహృదయంతో స్వీకరిస్తారని ఆశిస్తున్నాను.

—రచయిత

## భారత వంశీయులం

అందరూ !

భారత వంశీయులం
ఆంధ్రమాత బిడ్డలం
యుగ యుగాల నుండి మహా
యోధుల వంశీయులం
పచ్చనైన మా దేశపు
భాగ్యాలను కన్నుగుట్టి
దండయాత్ర సాగిస్తే
దండించే తీరుతాం
మరచినార మా పూర్వుల
మహావీరగాథలన్
వారి శౌర్య ప్రతాపాలు
వారి ధైర్యసాహసాలు
సంక్రమించె మాకు వార
సత్వ హక్కుగానటంచు
మరచినార నీచులార
మదమెక్కిన మూర్ఖులార

పురుషకంఠం :

పురుషోత్తమ గర్జనకు

స్వశమి సద్దరిల్లి నవ్వుచు
అలగ్జాండరంతవాడె
హడలెత్తెను మరచినార
మొగలాయీ ప్రభువులను
ముచ్చెమటలు పోయించి
గంగవెఱ్ఱు లెత్తించి
గజగజ లాడించినట్టి
సింహస్వప్న మనిపించిన
శివాజీని గుర్తులేద ?
మాతృదేశ రక్షణలో
మాకుసాటి లేరంచుగా
ప్రాణాలనుగూడ తృణ
ప్రాయంగా భావించి
తెనుగుబిడ్డ శౌర్యంలో
తెల్లదొరల వణకించిన
అల్లూరి సీతారామరాజు
నంతలోనె మరిచారా ?
రాదా? మీ తలపులోకి
రాణా ప్రతాపమూర్తి ? ॥భారత ॥

స్త్రీ కంఠం :

ప్రతాపాన తీసిపోరు
భారత నారీమణుల్
ప్రగల్భాలు ప్రలాపాలు
పనికిరావు మాముందర
దేశరక్షణమ్ము సేయ
దేనికైన వెనుకాడం
విప్లవాగ్ని జ్వాలలనే
వెలిగించిన వీరనారి
మహారాణి ఝాన్సీనే
మరచినార వైరివార ?
భద్రకాళి రూపమైన
రుద్రమాంబ గుర్తురాద ?  ॥భారత॥

బాలబాలికలు :

భరతమాత పుత్రుడైన
ప్రతిబాలుడు భరతుడే
అభిమన్యులు కొందరు
హమీరాదులు మరికొందరు
బాలచంద్రు లెందరో
ప్రతియొక్కడు భగత్సింగే

మాత రక్షణమ్ములోన
మాకు సాటిలేదన్నది
మరచినార చోరులార
మరలిపొండి యికనైనా ॥భారత॥

అందరూ :

కన్నతల్లి రక్షణకై
కంకణమ్ము గట్టినాము
భరతజాతి పౌరులెల్ల
ప్రళయకాల రుద్రులై
సమయమింక మించలేదు
క్షమాభిక్ష వేడుకొండి
వారిపొండి యికనైనా
సరిహద్దుల శత్రులారా
పచ్చనైన మా దేశపు
భాగ్యానికి కన్నుగుట్టి
దండయాత్ర సాగిస్తే
దండించే తీరుతాం

భారత వంశీయులం ఆంధ్రమాత బిడ్డలం
యుగ యుగాలనుండి మహా మౌనుల వంశీయులం.

# యానాదుల సరసం – జానపదగేయం

(జానపద గేయరచన పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందినది)

పురుషుడు : యాంపిల్లో జంగిరి బింగిరమంటావు
సీకటే గాడందకారంగుంటాది

స్త్రీ : యాందహో సిర్రుబుర్రుమంటావు
యాందిరో నావెంటబడి సంపుతావు

పు : యాంపిల్లో జంగిరి బింగిరమంటావు
సీకటే గాడందకారంగుంటాది
సుబ్బీ నినుసూడగానె పాణ మెట్టా బోనాది
సెలువ గుండెలు సత్తుంటు నీకాడ వాలకెంది

స్త్రీ : యాందహో సిర్రుబుర్రుమంటావు
యాందిరో నావెంటబడి సంపుతావు
సుబ్బా నినుసూడగానె సుర్రుమంద ఒళ్ళంతా
నీసూపుదగిలి దేహమంత సొక్కిపోయి సోలిపోయె

పు : సుబ్బీ నినుసూడగానె పాణమేమొ ఎగిరిపోయె
దేహమంత సల్లబడెను ఎడంత ఏగిరపోను

స్త్రీ : సుబ్బా నినుసూడగానె ఒళ్ళంత యేడెక్క
నా ఒంటిలోన యేడి నీకు ఒలకబోస్తనుండగా

॥యాంపిల్లో

# మరలి పోవయ్యా

(గాంధీజయంతి సందర్భంగా రచించి చదివిన గేయం)

ఈతని నెక్కడో చూచినట్లున్న దే
ఎవ్వడీతడు గుర్తురాడేమి నాకు
మాకు స్వాతంత్ర్యాన్ని సమకూర్చిపోయావు
బానిసత్వమువీడి బ్రదుకమన్నావు
ఇన్నేళ్ళ తర్వాత ఎట్లున్నారో
నీబిడ్డలను జూడ దిగివచ్చినావా?
గుర్తుకొచ్చావయ్యా ఓ గాంధి తాతా
గుర్తించి నీమీద కోపమొస్తున్నాది
భారతీయుడ నేను గాంధి సంతతి నేను
అనుకుంటె నాకేమో సిగ్గవేస్తోంది
కులమతాల్ పేరిట ఘోరాలు చేస్తానే
గాంధి శిష్యుడనంచు గావుకేకేస్తాను
పేదలరక్తాన్ని పీల్చివేస్తా నేను
నీదు సిద్ధాంతాల నేకరవుపెడతాను
నా లక్ష్యసిద్ధికి హింసనే నమ్ముతూ
నీ టోపినెత్తిపై నుంచుకుంటాను
భాషలో భేదాలు ప్రాంతీయభేదాలు
ఐకమత్యములేని అల్లకల్లోలాలు

ఎన్నూచినాగాని యేడ్పులూ హింసలూ
ఆర్తనాదాలతో అరుపులూ గోలలూ
పేదల బాధలూ పెద్దోళ్ళ డంబాలు
పరపీడనముకన్న ఘోరమౌ బ్రదుకులు
నువ్వు కలలుగన్న స్వాతంత్ర్య మెక్కడ
నీవుకోరిన రామరాజ్యమ్ము ఎక్కడ
నీలక్ష్యసాధనం గుర్తున్నవాడేడీ
నీకూర్చి గుర్తున్న శిష్యుడొకడేడీ
ఎందుకయ్యా నీకు వీరిపై మమత
నీ భరతదేశమ్ము ఎక్కడుందిప్పుడు
దేన్ని చూచేందుకై దిగిరాకు ఇకముందు
వీరిపై నీఆశలిక నింపుకోకు
మరలిపోవయ్యా
మా గాంధితాతా
మరిరాకు మావంక
మరలిపోవయ్యా

# నీ సంస్కృతి

(తెలుగు సాంస్కృతికోత్సవాల సందర్భంగా
సన్మానింపబడినసభలో చదివిన గేయం)

నాడు

మనుచరిత్రలోని గాన
మాధుర్యపు లోతుగాంచి
అల్లసాని పెద్దనపై
అలకజెంది భట్టుమూర్తి
వసుచరిత్ర వీణమీటి
కావ్యానికి ఘనత తెచ్చె

నేడు

కల్పవృక్ష మొకటి వ్రాసి
కావ్యానికి కాలమునివ్వ
అతనిపైన అలకజెంది
అవధులన్ని అతిగమించి
విషవృక్షము ఒకటె నాటి
కావ్యాన్నే మట్టుబెట్టె
ఏమాయెను నీ సంస్కృతి?... కలదా యిక నీ సంస్కృతి?

రేపు

పరపీడన బంధాలను
పగులగొట్టు దీక్షలో

ప్రజాశక్తి కూడగట్టి
ప్రాణాలను పణం బెట్టి
కులమతాల గూడు తెరచి
ప్రాంతీయత వెన్నువిరిచి
పాశ్చాత్యుల ప్రక్కలోన
బల్లెముగా మారినట్టి
సీతారామరాజుగన్న
జీవగడ్డ తెనుగుగడ్డ

నేడు

కులమతాల ఘర్షణతో
ప్రాంతీయోద్యమాలతో
ప్రజాశక్తి ముక్కలుగా
పలురకాల సంస్థలుగా
స్వాతంత్ర్యపు రెక్కలనే
కత్తిరించు తొత్తులనే
అందలాలకెక్కించే
మందలకే నిలయమయ్యె
ఏమాయెను నీ సంస్కృతి...కలదాయిక నిష్కృతి

నాడు

భరతనాట్య ప్రావీణ్యుల
కూచిపూడి ఆచార్యుల
నృత్యాలకు వేనోళ్లుగ
నివాళులు నర్పించిరి
సంగీతపు కడలి జిలికి
సుధారసము నందించిన
త్యాగబ్రహ్మను కన్నతల్లి ది
ధన్యమూర్తుల పుణ్యభూమిది

నేడు

జ్యోతిలక్ష్మి వ్యూపులకూ
కోతిగంతు గెంతులకూ
జోహారుల నర్పించెడి
మోహార్తుల వాసభూమిది
బాలమురళి కచ్చేరికి
బహుపల్చని సభచేరును
అరగంటకు హాలు పిల్లి
అరుపులతో మారుమ్రోగు
ఏమాయెను నీ సంస్కృతి...కలదా యిక నిష్కృతి

తెలుగువాడ వెలుగువాడ
ధీమంతుల వారసుండ
తిక్కన్నల, నన్నయ్యల
శ్రీనాథుల పోతన్నల
వేమన్నల గన్నతల్లి
వేయికళల జీవగడ్డ
నిన్ను గన్న తెనుగుతల్లి
గతంకాస్త తిరిగిచూడు
మత్తుకళ్ళు తెరిచిచూడు
మరుగుపడిన నీసంస్కృతి
దుమ్ముదులిపి వెల్ల వేసి
లోకాలకు చాటిచెప్పు
లోపాలను దిద్దుకొనుము
లెమ్ములెమ్ము తెనుగోడా
నిదురలెమ్ము మొనగాడా.

——·——

# దేశంకోసం

మా ముత్తాతల మహోన్నతాలూ
మా తాతల ఘనకార్యాలూ
కాళిదాసుతో మా సంబంధం
కృష్ణరాయలతో మా బంధుత్వం
గతించిపోయిన కళావైభవం
కవిపుంగవులు గానంచేస్తే
నే చూడనివన్నీ నాకెందుకనీ
నే నెవ్వరినో చెబితే మేలని
మనసువిప్పి నేమనవిజేసెదను
నమ్మండీ; నమ్మకపోండీ

వేంకటేశ్వరుని హుండీలోపల
వేలూలక్షలు వెదజల్లేస్తూ
ఆకలిమంటతో అరచే నరునికి
విదిలించను నే నెంగిలిమెతుకులు.

కుంటివాడికొక పైసాయివ్వను
గ్రుడ్డివాడిని మొగమే చూడను

గుడిలోరాత్రికి కొబ్బరికాయలు
వందలసంఖ్యలో కొట్టించేస్తా

పంచభక్ష్య పరమాన్నాలతో
పండుగజోరుగ జరిపించేస్తా
ఘరానవ్యక్తుల నందర బిలిచి
వందలు పెట్టి విందులు జేస్తా
"మాదాకాళం" అడిగిన ముసలిని
కసరి కుక్కలా అరచి తరుముతా

ప్రాణాలిస్తా ప్రజాసేవకని
ఓటుకు వందలు చెల్లించేస్తా
పదవినిపొందిన మరుక్షణానే
పిల్చిపిల్చి మిముకాల్చుకతింటా
ఖర్చుపెట్టినది రాబట్టేందుకు
పార్టీరంగులు మార్చేస్తుంటా
అవకాశం ఇకరాదని తెలిస్తే
ఐదుతరాలకు ఆర్జించేస్తా

భార్యల సంగతి ప్రస్తావిస్తే
భారత నారీమణులంతా
ప్రపంచానికే మణిపూసలుగా
అభివర్ణిస్తూ ఆనందిస్తా.

తరచుగ వేశ్యాగృహాల్లో నన్ను
చూచిన మిత్రులు సూటిగ అడిగితే
మెలుకువగా ముఖకవళిక మార్చి
వేశ్యోద్ధరణకు వెళ్ళితినంటా.

అధికార్లంతా లంచగొండులని
అదేపనిగ నేనరిచేస్తూంటా
నాపనిమాత్రం ఆగకూడదని
అతనికి లంచం నేనేయిస్తా.

దేవునిముందర అందర మొకటే
అన్నిమతాలూ చెప్పేదొకటే
కులమూగోత్రం పురోభివృద్ధికి
గొడ్డలిపెట్టుగ నున్నదటంచూ
వేదికపై నేనుపన్యాసమును
గంటలతరబడి దంచేస్తుంటా
అయ్యాబాబూ ఆదరించమని
జీవనానికొక నుపాధి నిమ్మని
సాయంగోరిన నిరుద్యోగిని
నీకులమేమని నిలదీసడుగుతా.

భారసంస్కృతి ప్రపంచానికే
తలమానికమని పాడేస్తా
కళాసంపదకు ఆలవాలమని
అడుగకుండగనే అభివర్ణిస్తా
కళాపోషణకు కాణీయివ్వను
కావాలంటే ఉపన్యసిస్తా.

మనిషికి మనిషికి తేడాలెందుకు
వందల ఎకరాల్ ఒక్కడి కెందుకు
ఉన్న పొలాలను భూకామందులు
బీదాబిక్కికి పంచాలంటూ
సంఘాల్ పెట్టీ సవాళ్లుచేసీ
దేశోద్ధరణకు దివిటీనంటా
నా వందెకరాలను నలుగుర కిమ్మని
సలహాచెప్పిన సహృదయునకు
ముందుగపంచి బికారినయ్యే
మొద్దునుగాదని ముఖానచెబుతా.

కరువొస్తూనే చందాలెత్తీ
వరదొస్తూనే వందలుదండీ
భూకంపానికి వుండేల్బట్టీ
నా పెంకుటింటి నొక మేడనుచేస్తా.

ఐకమత్యమే మనకారాధ్యం
ఐక్యంకండీ సోదరులారా

అంటూ వేదిక అదిరేదాకా
ఊకదంపుడుగ ఉపన్యసిస్తా
మాయింట్లోమాత్రం పార్టీలన్నీ
వేరువేరుగా పనిచేస్తుంటాయ్.
నా అర్థాంగొక కమ్యూనిస్టూ
నా తమ్ముడు జనతాసభ్యుడు
అన్నేమో అటు టి.డి. పార్టీ
ఇంతవరకు నేనిందిరకాంగ్రెసు
ఇకముందేమో యిప్పుడు చెప్పను.
ఏలేపార్టీ యేదైనాసరి
అధికారం మాయింటిని వీడదు
ఆదర్శాలతో ఐశ్వర్యాలతో
కోటి మహాత్ముల కన్నతల్లియై
సద్వర్తనులతో సాధుపుంగవులతో
వేదాల్ పుట్టిన పుణ్యభూమియై
ప్రపంచానికే తలమానికయై
ప్రకాశించిన భరతమాతకు
తలవంపులుగా తనయులమైతిమి
అహంకోస మధికారంకోసం
దేశాన్నమ్మే ద్రోహబుద్ధులం
కోట్లసంఖ్యలో నను-చోంట్లం.

యువకుల్లారా, యువతుల్లారా
భావిభారత పౌరుల్లారా

మాతకు పట్టిన దుర్గతి మాన్పి
శక్తినిపొందీ శపథంచేసీ
స్వార్థంకోసం దేశాన్నమ్మే
శనిగాళ్ళంతా సమాధిచేసి
నీతులుచెప్పి గోతులుతీసే
గుంటనక్కలను కొరతలువేసీ

అమాయకుల్ని మోసంచేసే
అమానుషుల్ని అంతంజేసి
దేవునిపేరున దోపిడిచేసే
పాపుల్నంతా పాతరవేసి
అధికారంతో అహంభావముతో
అధర్మాలతో ధనదాహంతో
దేశగౌరవమును నాశంచేసే

ప్రజానాయకుల భరతంపట్టీ
మచ్చపడిన నీమాత వైభవం
ప్రపంచాన నీ పూర్వపు ఖ్యాతి
నిలబెట్టేందుకు నెలకొల్పేందుకు
నడుముకట్టుమోయ్
నడుపు ముందుకోయ్
భరతజాతికి పట్టిన దుర్గతి
బాపిందాకా నిద్రపోనని
దీక్షపూనుకోయ్ ధీరుల్లారా
యువకుల్లారా యువతుల్లారా
భావిభారత పౌరుల్లారా.



రచయిత : శ్రీ బి. వై. నారాయణరెడ్డి

జననీ జనకులు : శ్రీమతి బుసిరెడ్డి లక్ష్మమ్మ, శ్రీ బుసిరెడ్డి చిన్నపరెడ్డి

జన్మస్థలం : కావలి, నెల్లూరు జిల్లా

విద్యార్హతలు : బి. ఎ., బి. యల్. (ఆంధ్ర విశ్వవిద్యాలయము)
డి. యస్. డబ్ల్యు. (కలకత్తా విశ్వవిద్యాలయము)
డి. పి. ఇ. (మద్రాసు విశ్వవిద్యాలయము)
టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్
సి. సి. డబ్ల్యు (బొంబాయి విశ్వవిద్యాలయము)

వృత్తి అసిస్టెంటు లేబరు కమీషనగారు ప్రభుత్వోద్యోగి

భిరుచులు : క్రీడలు, నాటక సంగీతాలు

ర రచనలు : ముద్రితాలు : ఎందరో మహానుభావులు (నాటకం)
నివేదన (గేయ సంపుటి)
సెఅజాణ (నవల)

అముద్రితాలు : నిర్మల (నాటిక)
రేవడు (రేడియో నాటిక)
తోడుదొంగలు (నాటకం)